# బీసీవై పార్టీలో చేరిన వట్టే మహేందర్ యాదవ్

**బోడె రామచంద్ర యాదవ్ సమక్షంలో పార్టీలో అధికారిక చేరిక**
**బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పనిచేస్తానన్న మహేందర్ యాదవ్**
**మహేశ్వరం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ**

శేరిలింగంపల్లి, జులై 13 (తెలుగుజ్యోతి):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన సామాజిక సేవకుడు వట్టే మహేందర్ యాదవ్ భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీలో అధికారికంగా చేరారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ సమక్షంలో ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బోడె రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధనకు అంకితభావంతో పనిచేయాలని మహేందర్ యాదవ్‌కు సూచించారు.అనంతరం వట్టే మహేందర్ యాదవ్ మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాలకు రాజకీయంగా తగిన గుర్తింపు, రాజ్యాధికారం కల్పించడమే భారత చైతన్య యువజన పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గ ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని రైతులు, యువత, మహిళలు, కార్మికులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ప్రతి గ్రామం, ప్రతి కాలనీకి చేరుకుని ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రజా సంక్షేమం కోసం నిస్వార్థంగా సేవ చేస్తానని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే తన బాధ్యతగా భావిస్తున్నానని, పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తానని స్పష్టం చేశారు.
తనపై నమ్మకం ఉంచి పార్టీలో అవకాశం కల్పించిన పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన ప్రతినిధులు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వట్టే మహేందర్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# సిద్దాపూర్‌లో గ్రామ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా జాతీయ రహదారిపై మహాధర్నా










**20 గ్రామాల ప్రజల ఆగ్రహ జ్వాలలు.. 44వ జాతీయ రహదారిపై రెండున్నర గంటల దిగ్బంధం..**
**ప్రభుత్వానికి చివరి హెచ్చరిక.. "జీవో 641 రద్దు చేయకపోతే ఉద్యమం మరింత ఉధృతం"**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 13

కొత్తూరు పోలీసులతో తోపులాట.. జేఏసీ నాయకుల అదుపులోకి తీసివేత.. గిరిజన మహిళల నిరసనతో ఉద్రిక్తతకొత్తూరు మండల పరిధిలోని సిద్దాపూర్‌లో ప్రతిపాదిత ఏకో టౌన్‌షిప్ (డంపింగ్ యార్డ్)కు సంబంధించిన జీవో నంబర్ 641ను రద్దు చేయాలంటూ చేపట్టిన ఉద్యమం సోమవారం ఉధృతరూపం దాల్చింది. కొత్తూరు, కేశంపేట, మహేశ్వరం మండలాలకు చెందిన సుమారు 20 గ్రామాల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు జేఏసీ ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చి 44వ జాతీయ రహదారిపై మహాధర్నా నిర్వహించారు. దీంతో రెండున్నర గంటల పాటు జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. పోలీసులు ట్రాఫిక్‌ను ప్రత్యామ్నాయ మార్గాల వైపు మళ్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది.డంపింగ్ యార్డ్‌ను వ్యతిరేకిస్తూ గత కొంతకాలంగా వినతిపత్రాలు, ధర్నాలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో బాధిత గ్రామాల ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. పార్టీలకు అతీతంగా నాయకులు జేఏసీగా ఏర్పడి మహాధర్నాకు పిలుపునివ్వగా వేలాదిగా ప్రజలు తరలివచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.మొదట ఆర్డీవోకు వినతిపత్రం అందించేందుకు సిద్దాపూర్‌లో సమావేశమైన నిరసనకారులు జేఏసీ చైర్మన్ అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, భాజపా నాయకులు అందే బాబయ్య, శ్రీవర్ధన్ రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, తెలంగాణ రక్షణ సేన నాయకుడు రమేష్, సిపిఎం నాయకులు రాజు, సాయిబాబా, ఎమ్మార్పీఎస్, ఎల్‌హెచ్‌పీఎస్ తదితర ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరారు.అయితే పోలీసులు వాహనాలను అడ్డుకోవడంతో నిరసనకారులు సిద్దాపూర్ నుంచి శేరిగూడ భద్రయ్యపల్లి వరకు పాదయాత్ర నిర్వహించి, అక్కడి నుంచి కొత్తూరు బైపాస్‌కు చేరుకుని 44వ జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. భారీ సంఖ్యలో ప్రజలు రహదారిపై కూర్చోవడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు చేసిన ప్రయత్నాలు ఉద్రిక్తతకు దారితీశాయి. కొందరు జేఏసీ నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించగా, గిరిజన మహిళలు పోలీసుల చర్యలను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. తోపులాటలో ఒక పోలీసు అధికారి రోడ్డుపై పడిపోవడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు అదనపు పోలీసు బలగాలను మోహరించారు.దాదాపు రెండున్నర గంటల పాటు జాతీయ రహదారిపై రాకపోకలు పూర్తిగా స్తంభించగా, అనంతరం పోలీసులు నిరసనకారులను చెదరగొట్టడంతో ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా సిద్దాపూర్ ప్రాంతంలో ప్రజా ఉద్యమం మరింత ఉధృతమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.ఈ వార్తను ఇంకా పత్రిక మొదటి పేజీ స్థాయిలో మరింత సంచలనాత్మక హైలెట్‌తో కూడా మార్చి ఇవ్వగలను.

# యువకుడు అదృశ్యం.. ఆచూకీ కోసం పోలీసుల గాలింపు

**విధులకు వెళ్తున్నానని చెప్పి వెళ్లిన**
**యువకుడు కనిపించకుండా పోవడం**
**హాఫీజ్‌పేట్‌లో కనిపించినట్లు స్థానికుల సమాచారం**
**ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి**

శేరిలింగంపల్లి, జులై 13 (తెలుగుజ్యోతి):

రంగారెడ్డి జిల్లా నవాబుపేట మండలం చిట్టిగిద్ద గ్రామానికి చెందిన ఓ యువకుడు అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన సోతురాజ్ ప్రదీప్ కుమార్ (23) వికారాబాద్ బస్ డిపోలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు.ఈ నెల 8వ తేదీ ఉదయం విధులకు వెళ్తున్నానని ఇంటి నుంచి బయలుదేరిన ప్రదీప్ కుమార్ తిరిగి ఇంటికి రాలేదు. తండ్రి త్యాగరాజు పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ స్విచ్ ఆఫ్ రావడంతో బంధువులు, స్నేహితులు, తెలిసిన ప్రాంతాల్లో వెతికినా ఎలాంటి ఆచూకీ లభించలేదు. ఈ నేపథ్యంలో తండ్రి త్యాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నవాబుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, ఆదివారం హాఫీజ్‌పేట్ ప్రాంతంలో ప్రదీప్ కుమార్ కనిపించినట్లు స్థానికులు వెల్లడించినట్లు సమాచారం.ప్రదీప్ కుమార్ ఆచూకీ తెలిసిన వారు 97049 63510 లేదా నవాబుపేట పోలీస్ స్టేషన్ -- 87126 70039 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.



# బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశంలో రాజేష్ పాండే.



తెలుగు జ్యోతి న్యూస్ 13 జులై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర రావు దేశ్ పాండే. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్, రాష్ట్ర అధికార ప్రతినిధి జన్వాడ సంగప్ప, జైపాల్ రెడ్డి, కులకర్ణి, కోవూరు సంగమేశ్వర్, ప్రతాపరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ,జిల్లా నాయకులు ,మండల నాయకులు, వివిధ మోర్చా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ కి టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కౌంటర్.




**జగ్గారెడ్డి కామెంట్స్...**
**బండి సంజయ్ కేంద్ర మంత్రిగా ఉండడం తెలంగాణ ప్రజల దురదృష్టకరం..**

తెలుగు జ్యోతి న్యూస్ 13 జులై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

కేంద్ర మంత్రి బండి సంజయ్ కి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కౌంటర్. బండి సంజయ్ కేంద్ర మంత్రిగా ఉండటం తెలంగాణ ప్రజల దురదృష్టకరమని జగ్గారెడ్డి అన్నారు. పదేళ్లు రాష్ట్రంలో బి ఆర్ ఎస్, కేంద్రంలో బిజెపి కలిసి సంసారం చేశాయన్నారు. పదేళ్లు మీకు రాజకీయ సంబంధాలు ఉన్నాయి కేంద్రంలో శాఖ మీ దగ్గరే ఉంది. హరీష్ రావుకి పట్టిన రోగమే బండి సంజయ్ కి పట్టింది అని జగ్గారెడ్డి తెలియజేశారు. డ్యామ్ సేఫ్టీ అధికారులతో సీఎం ప్రతిపక్షాలతో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మీటింగ్ ఏర్పాటు చేయండి. అప్పుడు కాలేశ్వరం ప్రాజెక్టుపై నిజా నిజాలు ఏంటో బయట పడతాయి అన్నారు. అవగాహన లేకుండానే బండి సంజయ్ కేంద్రమంత్రి అయిపోయారన్నారు. ప్రధాని మోడీ మీకు ట్రైనింగ్ ఇవ్వకుండా మంత్రి పదవి ఇచ్చారు అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# జర్నలిస్టు సంఘం నేత యాదగిరిని సన్మానించిన మాజీ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

తెలుగు జ్యోతి న్యూస్ 13 జూలై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి యు డబ్ల్యు జె ఐ జె యు) సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన బండారు యాదగిరిని బి.ఆర్.ఎస్ శాసనసభ పక్ష ఉపనేత మాజీ మంత్రి హరీష్ రావు, సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ సోమవారం సాయంత్రం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు డీ ప్రేమానందం,సంగారెడ్డి పట్టణ మాజీ కౌన్సిలర్ ఎస్ కే సాబేర్, గోవర్ధన్ నాయక్, చింతకుంట మల్ల గౌడ్, నాగరాజు గౌడ్, ఎం విటల్ ,కే శ్రీధర్ రెడ్డి, సంగారెడ్డి నియోజకవర్గ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొని జర్నలిస్ట్ బండారు యాదగిరి ,తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ సంగారెడ్డి జిల్లా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు.



Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

